




చెత్త సేకరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలంతా బాధ్యతగా సహకరించేలా పర్యవేక్షించి, మురుగునీటి డ్రైను కాలువల్లో వ్యర్థాలు వేస్తున్న వారికి జరిమానాలు విధించాలని కమిషనర్ వికాస్ మర్మత్ సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 7 వ డివిజను స్టోన్ హౌస్ పేట పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను నగర పాలక సంస్థ కమిషనర్ బుధవారం పర్యవేక్షించారు. డ్రైను కాలువల్లో క్రమంతప్పకుండా పూడికతీత పనులను చేపట్టాలని, సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. కార్పొరేటర్ మాల్యాద్రి, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు మెరుగైన వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి

కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి -గుడ్లూరు

రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాలు, భూ సేకరణపై తదితర అంశాలపై పోర్టు రెవెవిన్యూ అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పేర్కొన్నారు. రామాయపట్నం పోర్టు కార్యాలయంలో స్థానిక ఎంఎల్ఎ మహీధర్ రెడ్డితో కలిసి పోర్టు ఎపిఎంబి,రెవెన్యూ అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష చేశారు. పోర్టు నిర్మాణానికి సంబంధించిన అంశాలను పోర్టు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పోర్టు నిర్మాణం వల్ల నిర్వాసితులైన ఆవులవారిపాలెం, మొండి పాలెం 2 గ్రామాల్లో అర్అండ్అర్ కార్యక్రమాలు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మానవతా దక్పథంతో బాధ్యతతో పోర్టు అధికారులు ఆ గ్రామాలలో అవసరమైన సి సి రోడ్లు, త్రాగునీరు, పాఠశాల, అంగన్‌వాడీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కంపెనీ ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు ఎప్పుడు ప్రారంభించేది, ఎప్పుడు పూర్తి చేసేది ప్రణాళిక తయారు చేసి గురువారం సాయంత్రానికి నివేదిక ఇవ్వాలనీ కలెక్టర్ పోర్ట్ అధికారులను ఆదేశించారు. కర్లపాలెం అర్అండ్అర్ అంశాలను సమావేశంలో చర్చించారు. పోర్ట్ ఉద్యోగాలలో స్థానికులకు అవకాశం కల్పించడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాలను రూ .13.5 కోట్లతో చేపడుతున్నామని ప్రతాపరెడ్డి కలెక్టర్‌కు వివరించారు. పోర్టు నిర్మాణం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు వస్తాయని, ఈ ప్రాంతం అభివద్ధి జరిగి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రామాయపట్నం రోడ్డుకు భూములిచ్చిన రైతులకు పరిహారం చెక్కులను కలెక్టర్, ఎంఎల్ఎ అందజేసారు. ఎంఎల్ఎ ఎం .మహీధర్ రెడ్డి మాట్లాడుతూ వేగంగా మౌలిక వసతులు కల్పించి నిర్వాసితులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కర్లపాలెం నిర్వాసితులకు భూ సేకరణ పూర్తయిందన్నారు. పోర్టు పనులు చాలా వేగంగా జరుగుతున్నాయన్నారు. జనవరి నాటికి మొదటి షిప్ ను తీసుకరావడానికి వీలుగా అరబిందో కంపెనీ పనులు వేగంగా చేపడు తుందన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా దీన్ని ప్రారంభిస్తామని మహీధర్ రెడ్డి చెప్పారు. అనంతరం రామాయపట్నంలో జరుగుతున్న పోర్టు పనులను కలెక్టర్ జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. కర్లపాలెం నిర్వాసితుల కోసం సిద్ధం చేసిన లే ఔట్‌లను పరిశీలించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, సబ్ కలెక్టర్ శోభిక, పోర్టు ఎమ్‌డి ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ నాగార్జున,జనరల్ మేనేజర్ భీముడు, వెంకటేశ్వర రెడ్డి పద్మావతి పోర్ట్ అధికారులు ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

నిర్వాసితులకు చెక్కులు పంపిణీ

రామాయపట్నం పోర్టు దగ్గర రహదారిని నిర్మించేందుకు రైతుల దగ్గర తీసుకున్న భూములకి పరిహారం కింద కోటి 66 లక్షల విలువలో చెక్కులను కలెక్టర్ హరి నారాయణ ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. రహదారి నిర్మాణం కోసం మొత్తం ఏడెకరాల భూమిని సేకరించగా భూములకి సంబంధించి 16 మంది నిర్వాసితులకు గాను 13 మందికి ఒక ఎకరానికి 22 లక్షల రూపాయల ఉంచిన 13 మందికి చెక్కుల రూపంలో పరిహారం అందజేశారు. రామాయపట్నం కోర్టు దగ్గర నిర్మించిన కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి ప్రారంభించారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ



పొగాకు వేలం కేంద్రాలలో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : ఒంగోలు పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం.లక్ష్మణ రావు కందుకూరులోని 26 , 27 వేలం కేంద్రాలను బుధవారం సందర్శించి జరుగుతున్న పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు జరుగుతున్న మార్కెట్ కు అనుగుణంగా బేళ్లు తెచ్చుకోవాలని సూచించారు.బోర్డు వారు అనుమతించిన మేరకే పొగాకు సాగు చేయాలని సూచించారు. ఎరువులు కావలసిన రైతు సోదరులు ఈ నెల 26 తేదీ లోగా బోర్డు సిబ్బంది కి తెలియ పరచాలని తెలిపారు. బోర్డుకు బేలు తెచ్చేటపుడు తేమ, సాక్ లేకుండా జాగ్రత్తపడాలని తెలిపారు.సింగర బొట్ల పాలెం గ్రామంలో పచ్చిరొట్ట, జనుము పొలాలను సందర్శించారు.

ఐలాండ్ పనులకు శంకుస్థాపన

నెల్లూరు నగరంలోని ములుమూడి బస్టాండ్ వద్ద రూ. 50 లక్షలతో నిర్మించనున్న ఆజాద్ సెంటర్ లో ఐలాండ్ కు బుధవారం నగర ఎంఎల్ఎ డాక్టర్ పి. అనీల్ కుమార్ గారు శంకుస్థాపన చేశారు. డిప్యూటీ మేయర్ ఎం.డి. ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు వేలూరు మహేష్, పోట్లూరి రామకష్ణ ఆచారి, మొగళ్ళపల్లి కామాక్షి దేవి ఉన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26న విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. బుధవారం నగరం లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు టివిని ప్రసాద్ ,యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జకీర్ హుస్సేన్ పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా ప్రజా సంకల్ప యాత్రలో ప్రస్తుత ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ శాఖలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని చెప్పి హామీనిచ్చారన్నారు. ఆ హామీని గాలి కొదిలేశారన్నారు. కొన్ని ముఖ్యమైన సంఘాలుగా చెప్పుకుంటున్నటువంటి వారు ప్రభుత్వంతో ముఖ్యమైన గా చర్చలు జరుపుతున్నారే తప్ప కాంట్రాక్ట్ కార్మికులకు ఎటువంటి మేలు చేకూర్చే విధంగా వారి చర్చలు సాగడం లేదన్నారు. ఈ నేపథ్యంలో పవర్ జెఎసిలోని కొన్ని రెగ్యులర్ సంఘాలు , కాంట్రాక్టు కార్మిక సంఘాలను కలుపుకొని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ గా ఏర్పడి భవిష్యత్తు కార్యాచరణ ఏర్పాటు చేసుకొనేందుకు ఈనెల 26వ తేదీన విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. జయప్రదం చేయాలని కోరారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పెంచల ప్రసాద్, హజరత్ అయ్య, సురేంద్ర, రామయ్య , జిల్లా నాయకులు హరి నారాయణ, నాగయ్య, అంకయ్య, జయశంకర్ , యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూసమల్లి కృష్ణ, బొజ్జ సుమన్ జిల్లా నాయకులు నాగరాజు, సునీల్, ఆరిఫ్, బండి శీను, భాస్కర్ పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యుత్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -పొదలకూరు

రాష్ట్రంలో త్వరలో ప్రతి గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు లోని విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో కార్యాలయ భవనానికి బుధవారం ఆయన శంకుస్థాపన జరిపారు. రూ. 95 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎడి ఏఈ, ఈఆర్ఒ కార్యాలయ భవనానికి సంబంధించి గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ అవకాశం కొన్ని గ్రామాల్లో ఉందన్నారు. ఈ అవకాశాలను పరిశ్రమలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ ,వైసిపి నాయకులు గొగిరెడ్డి గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సోమ అరుణ, వేణుగోపాల్ రెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, పోల్ రెడ్డి, ఎం. శేఖర్ ట్రాన్స్‌కో ఎస్ఇ వెంకట సుబ్బయ్య, ఇ ఇ జయకష్ణారెడ్డి, ఎడి సురేంద్ర బాబు, ఏ ఇ శ్రీకాంత్ ఉన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మంత్రి కాకాణి

జియో ట్యాగింగ్ పనులు పూర్తి

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపిఎస్‌పిడిసిఎల్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జి ఐఎస్ టెక్నాలజీ ద్వార జియో ట్యాగింగ్ పనులు రేపు నెల ఆఖరి లోపల పూర్తి చేయాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఎపిఎస్‌పి డిసిఎల్ డైరెక్టర్(టెక్నికల్) యస్.వి.ఎస్. సుబ్బరాజు పేర్కొన్నారు. బుధవారం రూరల్స్ డివిజన్ అధికారులతో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. డిఈ సుబ్బరాజు మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ మెయింటెనెన్సు ఖచ్చితంగా చేయాలన్నారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్స్ ఏ. జయకష్ణారెడ్డి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సునీల్,అశోక్, సురేంద్ర అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ సుబ్బారావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. గత నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం విఆర్‌ఎల సమస్యలను పరిష్కరించలేదన్నారు. డిఎలో కోత పెట్టారని తెలిపారు. అనేక సార్లు మొరపెట్టుకున్న సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో ఎపి గ్రామ సేవకుల సహాయ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 21, 22 తేదీల్లో కందుకూరు మండల కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందని తెలిపారు. కనీస వేతనం రూ. 21 వేలు ఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని , నామినేలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఎలుగా నియమించాలని తదితర డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. రాములు బి వెంకటేశ్వర్లు బ్రహ్మానాయుడు ,రమేష్ ఎస్కే కాలేషా సుధాకర్ పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ బాలల విభాగంలో జరిగిన ఎంపికలో ప్రకాశం జిల్లా జట్టుకు కందుకూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన 11 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు పాఠశాల పిడి శ్రీనివాసరావు తెలిపారు. వారిని బుధవారం అభినందించారు. ఎంపికైన వారిలో సిహెచ్ శివ కార్తీక్, పి సాయిచరణ్, ఎం ప్రణయ్ కుమార్, సిహెచ్ చంటి, నవదీప్, ఎన్ ప్రదీప్, కే జస్వంత్ కుమార్, సిహెచ్ చరణ్ ,సిహెచ్ చందు తేజ ఉన్నారు. ఒకే పాఠశాల నుండి ఇంతమంది ఎంపిక కావడం పట్ల పాఠశాల హెచ్ఎం ఎం నరసింహమూర్తి, స్టాఫ్ సెక్రెటరీ పెరుగు ప్రసాదు, ఫస్ట్ అసిస్టెంట్ ఎన్ రమణయ్య, పాఠశాల పిడి ఎం నరసింహ హర్షం వ్యక్తం చేశారు.



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గ పరిధిలో యువ నాయకులు సందీప్, భాస్కర్, శ్రీకాంత్, బాదుల్లా, రాహుల్ సాయి, మస్తాన్ ఆధ్వర్యంలో వందలాది మంది యువకులు టిడిపిలో చేరారు.బుధవారం నగరంలోని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయానికి చేరుకున్న యువతకు టిడిపి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. యువతకు కోటంరెడ్డి సోదరులు , జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కాకర్ల తిరుమల నాయుడు పార్టీలో చేరేవారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, రాష్ట్ర రైతు కార్యదర్శి గున్నయ్య , జలదంకి సుధాకర్ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి : కెవిపిఎస్

నెల్లూరు : రాష్ట్రంలో దళిత గిరిజనుల పై దాడులు పెరిగాయని, ఒంగోలులో గిరిజన యువకునిపై అమానుషంగా దాడిచేసి మూత్రం పోసి హింసించిన నిందితులన అట్రాసిటీ కేసు కింద కేసులు నమోదు చేసి కఠినగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆ మేరకు ఆ సంఘం జిల్లా కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. మరో మారు ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య, ఆలూరి తిరుపాలు డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో గత నెలలో మోటా నవీన్ అనే గిరిజన యువకుడు పై కొంతమంది పెత్తందారీ వర్గానికి చెందిన యువకులు చావబాది మూత్రం పోసిన ఘటన అమానుషమని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా కమిటీ పేర్కొంది. ఈ సంఘటనను నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్య , చైర్మన్ దాసరి పోలయ్య,ప్రధాన కార్యదర్శి కొమరగిరి దయాకర్ తీవ్రంగా ఖండించారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

యువతి ఆత్మహత్య కేసులో లభ్యం కాని వివరాలు

తోటపల్లిగూడూరు : గుర్తు తెలియని ఓ యువతి చెట్టుకు ఉరి వేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన వెలుగులోకి వచ్చి నెల రోజులు దాటి పోతోంది. అయినా నేటికీ ఆయువతి వివరాలు లభ్యం కాలేదు. ఆ యువతి ఎవరు ? ఆత్మహత్యకు ఎందుకు పాల్పడింది ? ఇది ఆత్మహత్యా లేదా హత్యా అనే మిస్టరీని ఛేదించడంలో పోలీసులు విఫలమయ్యారని చెబుతున్నారు. మండలంలోని మండలం సౌత్ ఆములూరు కాలువ గట్టు సమీపంలోని గుబురు ప్రాంతం లోని చెట్టుకు గుర్తు తెలియని ఓ యువతి మతదేహం గత నెల 29వ తేదీన ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడింది. ఈ ఘటన సంభవించి నెల రోజులవుతున్నా ఆ యువతి వివరాలు తెలియలేదు. జిల్లాలోని ఏ ఒక్క పోలీస్‌స్టేషన్‌లోనూ ఇప్పటి వరకు మిస్సింగ్ కేసు నమోదు కాకపోవడం గమనార్హం. ఈ కేసు పోలీసులకు సవాలుగా మారింది. ఇప్పటికైనా పోలీసులు చొరవ తీసుకొని గుర్తు తెలియని యువతి వివరాలతో పాటు ఆత్మహత్య మిస్టరీని ఛేదించాల్సిన అవసరముందని సర్వత్రా అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



చెట్టుకు వేలాడుతున్న గుర్తు తెలియని యువతి మృతదేహం (ఫైల్)

కోవిడ్ నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి-నెల్లూరు : కోవిడ్ సమయంలో కరోనా బాధితులకు మెరుగైన వైద్యసేవలందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అందజేసిన నిధులు భారీ స్థాయిలో దుర్వినియోగం అయ్యాయంటూ గతంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టేందుకు వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ జొన్నలగడ్డ యాస్మిన్ బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి చేరుకున్నారు. కరోనా సమయంలో క్వారంటైన్ కేంద్రాల నిర్వహణ, క్వారంటైన్ కేంద్రాల ఏర్పాటు, కోవిడ్ వైద్యవిభాగాల్లో చికిత్సలు తీసుకుంటున్న బాధితులకు భోజన వసతి కల్పనల పేరుతో భారీ స్థాయిలో నిధుల వినియోగంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఛీఫ్ సెక్రటరీకి యాదగిరి అనే వ్యక్తి నేరుగా ఫిర్యాదు చేశారు. కోవిడ్ మొదటి, రెండో వేవ్‌ల సమయంలో బాధితులకు మెరుగైన వైద్యసేవలందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు అందజేశాయి. కేంద్రాల నిర్వహణ, వ్యాధి నిర్ధారణ అయిన వారికి మెరుగైన చికిత్సలు, రోగులను వైద్యశాలలకు తరలించేందుకు, క్వారంటైన్ కేంద్రాలకు తరలించి వైద్యసేవలందించేందుకు, బాధితులకు పోషక విలువలతో కూడిన భోజన వసతులు కల్పించేందుకు ,ఇలా సుమారుగా 43 విభాగాల నిర్వహణకు గాను రూ.10.50 కోట్లు ఖర్చు చేసినట్లు అప్పటి వైద్యాధికారులు ప్రభుత్వానికి లెక్కలు చూపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అందజేసిన నిధుల వినియోగంలో భారీ స్థాయిలో అవినీతి చోటు చేసుకుందంటూ యాదగిరి అనే వ్యక్తి ఆరోపించారు. వీటన్నింటిపై విచారణ చేయాలని ప్రభుత్వం ఆర్‌డి స్థాయి అధికారికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో డాక్టర్ యాస్మిన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణకు గతంలో డిఎంఅండ్‌హెచ్ఓగా విధులు నిర్వహించిన డాక్టర్ రాజ్యలక్ష్మి హాజరు కాగా, ఫిర్యాదు చేసిన యాదగిరి అనే వ్యక్తి హాజరు కాలేదు. ఖర్చు వివరాలు, ఉద్యోగ నియామకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.ఆర్‌డి మాట్లాడుతూ రికార్డులు అన్ని పరిశీలించామని, పూర్తి స్థాయిలో నివేదికను తయారు చేసి హెల్త్ డైరెక్టర్‌కు అందజేస్తామన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో బైఠాయింపు

ప్రజాశక్తి-గుడ్లూరు

హత్య కేసులో నిందితులపై చర్యలు తీసుకోవడంలో పోలీసుల ఉదాసీన వైఖరిని వ్యతిరేకిస్తూ గుడ్లూరు మండలం పాజర్ల గ్రామానికి చెందిన ఇటీవల హత్యకు గురైన పాటి హనుమంతు భార్య నాగమ్మ, ఆమె కుమార్తెలు పావని, మనీషా ,శ్రావణి వారి బంధువులు గుడ్లూరు పోలీస్‌స్టేషన్‌లో బైఠాయించారు. మంగళవారం రాత్రి 8 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ధర్నా నిర్వహించారు. పథకం ప్రకారం హత్య చేసినా నిందితులను అందరిని అరెస్టు చేయలేదని, కేవలం రాయితో కొట్టి దారుణంగా చంపివేసిన నిందితుడు మహేష్ పై నామమాత్రంగా మంత్రంగా కేసు నమోదు చేసి అరెస్టు చూపించారని, మిగతా వారిని అరెస్టు చేయలేదని పోలీసులపై ధ్వజమెత్తారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటికైనా న్యాయం చేయాలని, లేకపోతే తమ ధర్నాను కొనసాగిస్తామని హెచ్చరించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పాత బకాయిలు , డిఆర్, పిఆర్‌సి సమస్యను సైతం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎస్ఎం గౌస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేయడం దారుణమన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి ఎస్‌పివిఎన్. మూర్తి మాట్లాడారు. పలు తీర్మానాలుప్రవేశపెట్టిగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

అనితపై అసభ్యకర వార్తలు సరికాదు


ప్రజాశక్తి-కందుకూరు : తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సోమవారం ఓ దినపత్రికలో వచ్చిన అసభ్యకర వార్తను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య తెలిపారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. వంగల పూడి అనిత టిడిపిలో క్రియాశీలకంగా పనిచేస్తూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆడబిడ్డలకు ఏ ప్రాంతంలో అన్యాయం జరిగినా వారికి , వారి కుటుంబానికి అండగా నిలబడుతుందన్నారు. జగన్ ప్రభుత్వంపై పోరాటం చేస్తుంటే చూసి ఓర్వలేని, సహించలేని వైసిపి దిగజారి ప్రవర్తించిన తీరు దారుణమన్నారు. ప్రభుత్వంలో జరిగే లోపాలను ఎత్తిచూపిస్తూ ప్రజలపక్షాన నిలబడాల్సిన దినపత్రిక వైసిపి నాయకుల మోచేతి నీళు తాగుతూ మహిళలపై నీచమైన భాషలో వార్త ప్రచురించడాన్ని అభ్యంతరం వ్యక్తం చేశారు. వైసిపిలో ఉన్న మహిళలపైన ఇటువంటి వార్తలు వచ్చినా ఖండిస్తామన్నారు. వచ్చిన వార్తపై మహిళా కమిషన్ స్పందించి , సుమోటోగా స్వీకరించి దినపత్రిక యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సౌభాగ్య డిమాండ్ చేశారు. నెల్లూరు పార్లమెంటు తెలుగు మహిళా అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ , కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ , ఆర్గనైజింగ్ సెక్రెటరీ కంసాని మయూరి , క్రిస్టియన్ సెల్ అధికార ప్రతినిధి ఎండ్లూరి ఎస్తేరమ్మ , అత్తంటి శ్రీలక్ష్మి , రావి సరిత , ముప్పరాజు హారిక తొట్టెంపూడి అశ్విని పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దివి సౌభాగ్య

30న కర్షక, కార్మిక సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 30నప విజయవాడలో జరిగే కర్షక కార్మిక సదస్సుకు అధిక సంఖ్యలో వ్యవసాయ, కార్మిక, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని అఖిల పక్ష రైతు సంఘం నాయకులు పిలుపు నిచ్చారు. బుధవారం అఖిలపక్ష రైతు సంఘం నాయకులు నగరంలోని సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. రైతు సంఘం నాయకులు షేక్ షానవాజ్, చెరసాని కోటిరెడ్డి ,మూలే వెంగయ్యలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తున్నదన్నారు. గతంలో రైతులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకురావడంతో దేశం లోని రైతులంతా ఒక్క తాటిపై నిలబడి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుదీర్ఘంగా పోరాటం చేశారన్నారు. ఈ ఫలితంగా నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పి ఆ చట్టాలను తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అ హామీ ఇచ్చి నీటికి దాదాపు సంవత్సరకాలం దాటుతున్న హామీగానే ఉంది తప్ప ఆచరణకు నోచుకోలేదన్నారు. వివిధ రైతు సంఘాలకు చెందిన నాయకులు సిరాజ్, మున్నా ,లీల మోహన్, రాజగోపాల్ ఓ వి కష్ణ నెల్లూరు రమణయ్యలతోపాటు పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



జిల్లా వైద్యశాలలో కేరళ బృందం పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేషనల్ హెల్త్ మిషన్ సూచనలతో కేరళ డాక్టర్లు సరిత, డాక్టర్ సజిత, నేతృత్వంలో కేరళ బృందం ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలు ఒపి, రికార్డులను ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, పురిటి పిల్లల విభాగం, ఎక్స్-రే విభాగం, ఆక్సిజన్ విభాగం, ల్యాబ్ యూనిట్లను పరిశీలించారు. అనంతరం డాక్టర్లు సరిత, సజిత, డిసిహెచ్ రమేష్ మాట్లాడుతూ జిల్లా వైద్యశాల పిహెచ్‌సి సబ్ సెంటర్లు అన్ని కేంద్రాలను సమగ్రం క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను కేంద్ర ఆరోగ్య శాఖకు పంపుతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్‌కు కూడా పంపుతామన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహణపై సంతృప్తిగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం, ఆర్ఎంఒ ఉషా సుందరి, కేరళ బృందం ఎన్‌ఎ సహన, ఎన్‌ఎ రిషి, సిబ్బంది పాల్గొన్నారు.

'మహాశక్తి'తో టిడిపి విజయం తథ్యం



ప్రజాశక్తి-కావలి : మహాశక్తి కార్యక్రమం ద్వారా 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తథ్యమని పట్టణ తెలుగు మహిళలు ధీమా వ్యక్తం చేశారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం బుధవారం భారీగా తెలుగు మహిళలు "మహాశక్తి" కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా సాయిబాబా గుడిలో మహిళలందరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. మాలేపాటి సుబ్బానాయుడు వర్ధిల్లాలి!, మహాశక్తి వర్ధిల్లాలి! అంటూ మహిళలు నినాదాలు చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వైసిపి ప్రభుత్వమే కారణమంటూ మహిళ నేతలు ఎద్దేవా చేశారు. మహిళలకు రక్షణ లేదంటూ వాపోయారు. కార్యక్రమంలో పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోదాయల వాసంతి, గోళ్ల అమర్ జ్యోతి, కొల్లూరు అశ్విని, రాధమ్మ, ఆయేషా, బత్తుమ్మ, సుప్రజ, పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ



ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక దళితవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థుల, ఆయా మధ్యాహ్న భోజన నిర్వాహకుల హాజరు పట్టీలను, మధ్యాహ్న భోజన రికార్డులను, పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన గుణాత్మక బోధన చేస్తూ ప్రతి తరగతి విద్యార్థులు వర్క్‌బుక్ పూర్తి చేసే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తూ మెనూ ప్రకారం తమ సొంత పిల్లలకు ఎంత రుచి శుచికరంగా భోజనం తయారు చేస్తామో అంతే రుచికరంగా భోజనం తయారు చేయాలన్నారు. ఆ విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని మధ్యాహ్న భోజనం తయారీ విధానాన్ని గమనించాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్, ఉపాధ్యాయులు ఖలీల్ హుసేని, రామక్రిష్ణారెడ్డి, నరసింహులు, సీఆర్‌పి బోసు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని కేశవరం పంచాయతీ పరిధిలోని తిమ్మసముద్రం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఎంఇఒలు శ్రీధర్, నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్రాపౌట్స్‌పై ఉపాధ్యాయులతో మాట్లాడారు. హాజరు పట్టీలు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వంటి మెనూ విషయాలను పరిశీలించారు. ప్రతి క్లాస్ రూమును కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ట్యూయాట్లు ఎస్ సతీష్ బాబు, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ వి.సౌజన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో జిల్లా జిసిపిడి టి.మమత బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిసిపిడి మాట్లాడుతూ ఈ ఏడాది పూర్తి స్థాయిలో అడ్మిషన్ల కోట పూర్తి చేయడం ఆనందంగా ఉందన్నారు. మంచి ఫలితాలు వచ్చే విధంగా పని చేయాలన్నారు. అనంతరం పిల్లల ఆహార విభాగం కిచన్ తదితర వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం పంపిణీ



ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని టీబీ వ్యాధిగ్రస్తులకు సీతారామపురం పిహెచ్‌సిలో డాక్టర్ అమరనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అదనపు పోషకాహారాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందజేశారు. టీబీ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తద్వారా టీబీ వ్యాధి నుండి త్వరగా కోలుకొని 2025 నాటికి టీబీ అంతం కావాలని నినాదంతో ఇటువంటి అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. డాక్టర్ రవి కుమార్, డాక్టర్ స్వప్న రెడ్డి, డాక్టర్ అనీస్ సల్మా, సబ్ యూనిట్ అధికారి ఎస్‌జి నౌషద్ బాబు, టీబీ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఎస్‌టీ ఎస్ మురళి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు వైద్య పరీక్షలు



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని 24 మంది అంగన్‌వాడీ విద్యార్థులకు బుధవారం వరికుంటపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. బరువు తక్కువ ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, సూచనలను, వైద్యులు అందజేశారు. పిల్లల డాక్టర్ ఉత్తేజ్, వరికుంటపాడు వైద్యాధికారిని కరిష్మా, సిహెచ్ఒ రాజశేఖర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల వితరణ



ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్ ఉన్న సంయుక్త 'సేవాసంస్థ' కార్యాలయంలో సంస్థ సభ్యుల సహకారంతో బుధవారం కళ్యాణి, రేహంతున్నీసా, జరీనా, కౌసల్య, చాముండేశ్వరి అనే ఐదుగురు మహిళలకు స్వయం జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్ల వితరణ చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా, సంస్థ గౌరవ సభ్యులు ఎమ్ అజిత్ బాబు, ఎమ్ఎవిన్ ప్రసాద్ రావు పాల్గొని మహిళలకు కుట్టు మిషన్లు వితరణ చేశారు. కుట్టు మిషన్లు అందుకొని ఆదుకొన్న సంయుక్త సేవా సంస్థ వారికి కృతజ్ఞతలు తెలుపుకున్నామని మహిళలు పేర్కొన్నారు.

చైల్డ్ ఆశ్రమానికి 30ఏళ్లు..



ప్రజాశక్తి-కావలి : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం అల్లూరు మండలం గొల్లపల్లిలో ఏర్పాటు చేసిన చైల్డ్ ఆశ్రమానికి మూడు దశాబ్దాలు అని ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. చైల్డ్ ఆశ్రమ నిర్వాహకులు ఆదర్శ గాంధేయ వాది జమ్మల గంగాధర్ అనే ఉద్యోగాన్ని రాజీనామా చేసి, బాల కార్మికుల కోసం ఆశ్రమ పాఠశాలను నిర్వహించారని తెలిపారు. చైల్డ్ ఫాక్టరీలలో పనిచేస్తున్న బాల కార్మికులను ఆశ్రమంలో చేర్పించి, విద్యాబుద్ధులు నేర్పిస్తూ, ఒక ఆదర్శవంతమైన పాఠశాలను నిర్వహించారని తెలిపారు. నిరుపేద అనాథ బిడ్డలకు ఎంతగానో ఉన్నత విద్యను అందిస్తూ, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతున్న శరత్ మనస్ఫూర్తిగా అభినందిస్తూ, నిస్వార్థంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా ప్రశంసించారు. సమాజంలోని విద్యావేత్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ విద్యాసంస్థను సందర్శించి ప్రోత్సహించాలని అవసరం ఎంతైనా ఉందన్నారు.

నేడు ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరిలోని వెంకటాచలం అతిథి గృహంలో మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు సూచనల మేరకు మండల టిడిపి కన్వీనర్ క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌లకు గురువారం శిక్షణ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ చింతలచెరువు బయన్న బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణలో ఓటర్ల వెరిఫికేషన్ హౌస్ మ్యాపింగ్ తదితర అంశాలపై ట్రైనర్లు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జిల్లా జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్, నియోజకవర్గం వికాస్ పాల్గొంటారన్నారు.

కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆత్మకూరు మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశాన్ని పట్టణంలోని డాక్టర్ చెర్లో రమణారెడ్డి భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులుగా ఎక్కువ శాతం ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాలకు చెందినవారు ఉన్నార



మాట్లాడుతున్న పెంచలనర్సయ్య

న్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చారు. ఆ హామీ ఇప్పటికీ అమలు కాలేదని, వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతు న్నామన్నారు. అనంతరం జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ నూతన కమిటీని గౌరవ అధ్యక్షులుగా కొప్పోలు డేవిడ్ రాజు, అధ్యక్షులుగా జి.రూబిన్, కార్యదర్శిగా జి.నాగేంద్ర, కోశాధికారి గురవయ్య, సహాయ కార్యదర్శి ఎస్డి రిజ్వాన్, ఉపాధ్యక్షులు భాస్కర్, కమిటీ సభ్యులుగా జి.శీనయ్య, జి.కృష్ణయ్య, టి.చారుహాసన్, ఎన్.రమేష్, కె.రామ య్య, టి.ధనమ్మ, కమలమ్మ, చిన్న ఏడుకొండలు, ఏకగ్రీవం గా ఎన్నికయ్యా రు. సమావేశంలో సిఐటియు అధ్యక్షులు నాగయ్య, మండల కార్యదర్శి కె.హజరత్త య్య, జిల్లా సిఐటియు నాయకులు జి శివప్రసాద్, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి



వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

స్వచ్ఛభారత్ హరితహారం పంచాయతీ కార్మికులకు రావాల్సిన వేతనాలు చెల్లించాలని బుధవారం కావలి డిఎల్‌పిఒకు ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాశేశ్వరరావు కార్మికులతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నియోజకవర్గాలలో స్వచ్ఛభారత్ కాకులకు హరిత హారం కార్మికులకు పంచాయతీ కార్మికులకు సుమారు 7 నెలలు నుండి 11 నెల జీతాలు ఇవ్వాలన్నారు. ఏ పంచాయతీలో అడిగిన 15 ఫైనాన్స్ డబ్బులు రావాలని చెబుతున్నారని తెలిపారు. దాంతో కార్మిక కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని వాటి వివరాలు తెలిపి తమ కార్మిక కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. హైకోర్టు ఇచ్చిన అదేశాల ప్రకారం టెంపర్ విధానం లేకుండా విధులలో కొనసాగించాలని ఆ విధానాన్ని అమలు పరిచే విధంగా పంచాయతీ కార్యదర్శులకు తెలపాలన్నారు. ముఖ్యంగా పిఎఫ్, ఇఎస్ఐ బీమా సౌకర్యాలను కల్పిస్తూ కార్మికులకు రావాల్సిన యూనిఫారం సబ్బు నూనె, పనిముట్లు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

దుకాణాలలో ఎస్ఐ తనిఖీలు



ప్రజాశక్తి-మర్రిపాడు : జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు స్థానిక బస్టాండ్ సెంటర్లోని ప్రొవిజన్ షాపులు, కిరాణా అంగళ్లలో బుధవారం ఎస్ఐ పి.విశ్వనాథరెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు యాసిడ్ విక్రయిస్తున్న దుకాణదారులతో మాట్లాడారు. బాత్రూములు శుభ్రం చేసేవి, ఇతర పనులకు ఉపయోగించే యాసిడ్ కొనుగోలు చేసే వారు వస్తే, వారి ఆధార్, ఫోన్ నెంబర్, ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతి పత్రంను పరిశీలించి అమ్మాలని సూచించారు. మండలంలో యాసిడ్ అమ్మేవారు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందాలని, దుకాణానికి వచ్చి కొనుగోలు చేసే వారి ఆధార్ కార్డు, ఫొటో, ఫోన్ నెంబర్ సేకరించాలన్నారు. తెలియని వ్యక్తులు వచ్చి యాసిడ్ కొనుగోలు చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఆయనవెంట ఎఎస్ఐ రామచంద్రయ్య, కానిస్టేబుళ్లు ఉన్నారు.

కిరాణా దుకాణాల్లో ఎస్ఐ తనిఖీ



ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్రంలో జరుగుతున్న యాసిడ్ దాడులను అరికట్టేందుకు జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక దుకాణాలను ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తమ సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసిడ్ అమ్మే దుకాణా దారులు ప్రభుత్వ అనుమతులతో వచ్చే యాసిడ్ అమ్మకాలు జరపాలని కొత్త వ్యక్తులు ఎవరైనా యాసిడ్ కోసం వస్తే తప్పనిసరిగా వారి ఫోన్ నెంబరు, ఫొటో, ఆధార్ తీసుకోవాలని దుకాణ యాజమానులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయం మండలంలోని దుకాణదారులు గమనించాలని కోరారు.

త్వరలో ఉప ఖజానాలు ప్రారంభం



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి, వింజమూరు నూతన ఉప ఖజానా కార్యాలయాలు త్వరలో ప్రారంభం కానున్నాయని జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉప ఖజానా కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా కార్యాలయాన్ని తనిఖీ చేశామన్నారు. ఉదయగిరి, వింజమూరు నూతనంగా నిర్మాణం చేపడుతున్న సబ్ ట్రెజరీలు ప్రారంభానికి సిద్ధమవుతున్నాయని 15 రోజుల్లో పూర్తిస్థాయిలో నిర్మాణ పనులను పూర్తిచేసి ఇస్తున్నట్లు గుత్తేదారులు తెలిపారన్నారు. ఇటీవల పూర్తిస్థాయిలో పనులకు సంబంధించి బిల్లులు మంజూరయ్యాయని త్వర తిగతిన చేపట్టాల్సిన పనులను పూర్తి చేయాలని గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయ రికార్డులను పరిశీలించి పెన్షన్‌దారులకు ఇబ్బందులు కలవకుండా ఇంతవరకు ఈ కెవైసి చేసుకొని 60 మంది పెన్షన్ దారులు వారు చేసుకునేలా చూడాలన్నారు. సబ్ ట్రెజరీ కార్యాలయం పరిధిలో ఈకెవైసి చేయించుకొని పెన్షన్‌దారులు అధికారులకు సహరించి ఈ కెవైసిని పూర్తి చేసుకోవాలన్నారు. సబ్ ట్రెజరీ కార్యాలయ అధికారిణి మమత, సీనియర్ అసిస్టెంట్ బొమ్మ తట్టు శ్రీహరి పాల్గొన్నారు.

26న జాబ్‌మేళా

ప్రజాశక్తి-కోవూరు : నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో 2వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కోవూరు మండలంలోని పడుగుపాడు (స్టవ్ బీడీ కాలనీ)లో ఉన్న యరబాక కృష్ణారెడ్డి-కౌసల్యమ్మ (వైఆర్‌కె అండ్ కె) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్, ట్రైనింగ్ శాఖ, నెల్లూరు, ప్రభుత్వం "జాబ్ మేళా" నిర్వహిస్తుంది. "జాబ్ మేళాలో" వివిధ ప్రాంతాల నుండి సుమారు 14 కంపెనీలలో 1227 ఉద్యోగాలు భర్తీ చేయడానికి కంపెనీ ప్రతినిధుల సమక్షంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కావున జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

5 కోట్లమందికి సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశంలోని ఏ రాష్ట్రంలో చేయని విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 5 కోట్ల ధృవీకరణ పత్రాలను ప్రజలకు ఉచితంగా అందచేశారని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మురగళ్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మురగళ్లలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయ భవనాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలోని 93 సచివాలయాల్లో 65 సచివాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని తమకు తెలుపుతున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించారని, చుక్కల భూములు, అసైన్‌మెంట్ భూముల విషయంలో సిఎం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. దానిద్వారా ఆత్మకూరు నియోజకవర్గంలో సుమారు 50 వేల ఎకరాల్లో రైతులకు మేలు జరుగుతుందని వివరించారు. మురగళ్ల సచివాలయ పరిధిలో రూ.18 కోట్లు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు



సచివాలయంను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

నిధులు మంజూరు చేశారని, ఇందులో రూ.14 కోట్లు నిధులు సంక్షేమ పథకాల రూపంలో అందచేసి ప్రజల ఆర్థికంగా అభివృద్ధి చేశారని వివరించారు. గత ప్రభుత్వాల హయాంలో రూ.కోటి కూడా నిధులు విడుదల చేసి ఉండరన్నారు. అంతేకాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో పేదరికం తగ్గుముఖం పట్టిందని తెలిపారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో దాదాపు సగం కంటే పేదలు తగ్గుముఖం పట్టారన్నారు. 2016లో 11.77 శాతంగా ఉన్న పేదరికం రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 10శాతం కంటే తగ్గి 6.05కు చేరిందని వివరించారు. ప్రతిఒక్కరీ సంక్షేమాన్ని కోరుకునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మరోమారు ఆశీర్వదించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ పువ్వాడి హరిత, వల్లభనేని రాజేంద్ర, సాన వేణుగోపాల్ రెడ్డి, నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పువ్వాడ శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌కు నివాళులు..

ప్రజాశక్తి-బిట్రగుంట

అల్లూరు మండలంలో వివిధ పత్రికల్లో విలేకరిగా పనిచేసి, ప్రజాశక్తి విలేకరిగా ఉన్న కలిచేటి రాజశేఖర్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. బుధవారం అయన పుణ్యను మొదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా ప్రజాశక్తి కార్యాలయం మేనేజర్ కోటేశ్వరరావు, రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కావలి పట్టణం ప్రెస్‌క్లబ్ నుండి విలేకర సోదరులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భర్తను కోల్పోయిన ఆ కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీనిచ్చారు. వారికి తోచిన నగదును మృతి చెందిన రాజశేఖర పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో టీవీ టెన్ వెంకట్రావు, ఐ న్యూస్ జనార్థన్, సిక్స్ టీవీ తిరుమల, హెచ్ఎం న్యూస్ వాలి, సూర్య తెలుగు న్యూస్ ప్రభావతి, ఎంఆర్ న్యూస్ రవి, సాక్షి పత్రిక ప్రవీణ్, నారాయణ, మురళి, తదితరులున్నారు.

ఫిర్యాదుపై డిఎల్‌పిఒ విచారణ

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఉన్న టేకు చెట్లను అనధికారికంగా విక్రయించడంతోపాటు పంచాయతీకి సంబంధించిన స్థలాన్ని ఇతరులకు కేటాయించారని సర్పంచ్ పాములూరి సామ్రాజ్యంపై స్థానికులు అరాఫత్ నవాజ్‌లు చేసిన ఫిర్యాదు మేరకు బుధవారం కావలి డిఎల్‌పిఒ రాధ మాధవి లత విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా స్థలాన్ని పరిశీలించడంతోపాటు వివరాల ను సేకరించి రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్ర మంలో పంచాయతీ ఇఒ నరసయ్య పాల్గొన్నారు.

కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : భూమిని కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు లబ్ధి పొందవచ్చని తహశీల్దార్ జగదీష్‌బాబు వ్యవసాయ అధికారి ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఒలు, విఎఎలకు, కౌలు రైతు కార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కౌలు రైతులకు పంట నష్టంతోపాటు రైతు భరోసా పిఎం కిసాన్ పొందే పథకాలు పొందవచ్చన్నారు.

ఎంఇఒకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న శేషాద్రి వాసుకు ఇటీవల మనుబోలు మండలం ఎంఇఒగా ప్రమోషన్ రావడంతో బుధవారం ఆయనను సన్మానించారు. బదిలీ అయిన మరికొంతమంది ఉపాధ్యాయులను, పాఠశాల ప్రధానోపాధ్యాయు లుగా బదిలీపై వచ్చిన అనంతలక్ష్మి, స్థానిక కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లికార్జున వారిని సేవలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



విశ్వరూప మహాసభకు సిద్ధమవ్వాలి

ప్రజాశక్తి-కలిగిరి

విశ్వరూప మహాసభకు మాదిగలు సిద్ధమవ్వా లని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ పిలుపునిచ్చారు. ఉదయగిరి నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం మండలంలోని ఆర్‌అండ్‌బి బంగ్లాలో మండల ఎంఆర్‌పిఎస్ ఇన్‌ఛార్జి నందిపోగు వెంగలరావు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హలో మాదిగ చలో హైదరాబాద్ లక్షలాది మందితో ఆగస్టులో జరగబోయే విశ్వరూప మహాసభను విజయవంతా నికి మాదిగల సత్తా ఏమిటో నిరూపించాలన్నారు. అందుకు ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని నిర్మించేందుకు జరిగే పోరాటంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు



మాట్లాడుతున్న సూరిపాక వాసుదేవమాదిగ

రావినూతల చినరాములు మాదిగ, మండలం నాయకులు గోసాల కొండలరావు మాదిగ, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎంఎస్ జిల్లా కో కన్వీనర్ మంద సుజాత, ఎంఎస్‌పి మండల కన్వీనర్ రోడ్డా హాజరత్ మాదిగ, ఎంఎస్‌పి కో కన్వీనర్ బొర్రా వెంగయ్య మాదిగ, ఎంఎస్‌ఎఫ్ నాయకులు తుమ్మూరి సుధీర్, గోసాల మధు, కొండాపురం ఎంఎస్‌పి నాయకులు కె.ఆంథోనీ, టీ.కొండలరావు, పి.చిన్నయ్య, వింజమూరు మండల ఎంఎస్‌పి నాయకులు, జీ.చినపెంచలయ్య, జీ.రవీంద్ర, దుత్తలూరు మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు జీ.సింహాద్రి, మండల ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహించొద్దు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-జలదంకి

రెవెన్యూ అధికారులు, సచివాలయ ఉద్యోగులు విధులలో అలసత్వం వహించవద్దని కావలి ఆర్‌డిఒ శీనా నాయక్ అన్నారు. బుధవారం కేశవరం పంచాయతీలోని తిమ్మసముద్రం సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ రావిప్రసాద్ నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయాల వ్యవస్థ ఎలా పనిచేయాలో తెలియజేస్తూ జగనన్న సురక్ష కార్యక్రమం తీరుతెన్నులను వివరించారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి, మండల స్థాయి నుండి డివిజన్ స్థాయికి, జిల్లా స్థాయికి సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయాల ఉద్యోగులదేనని ఆర్‌డిఒ శీనా నాయక్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రజల ఇంటి వద్దకే పాలన అందించాలనే ఉద్దేశంతో, దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలోనే సచివాలయాల వ్యవస్థను రూపొందించారన్నారు. ఇటీవల కాలంలో కేశవరం పంచాయతీ నుంచి ఆర్‌డిఒ, జిల్లా కలెక్టర్ ఆఫీసులకు సమస్యల పరిష్కారం కోసం పదుల సంఖ్యలో అర్జీలు వస్తున్నాయన్నారు. సమస్యను



మాట్లాడుతున్న ఆర్‌డిఒ శీనానాయక్

స్థానిక పాలకులు, మండల స్థాయి అధికారులు స్థానికులతో కలిసి సచివాలయాల పరిధిలోనే పరిష్కరించాలని సూచించారు. ఇక్కడ నుంచి సమస్యల పరిష్కారం కోసం ఎవరైనా ఆర్‌డిఒ, కలెక్టర్ ఆఫీసులకు అర్జీలు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ బాబు, తహశీల్దారు సిహెచ్ పద్మావతి, డిఎల్‌డిఒ కనకదుర్గ భవాని, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ సతీష్ బాబు, వ్యవసాయ అధికారిని బి శైలజ, ఎపిఒ శ్యామల, ఎంఇఒలు శ్రీధర్, నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ ప్రసాదు, ఇఒపిఆర్‌డి కె.రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, విఆర్ఒ శివ ప్రసాద్, వైసిపి నాయకులు గణాది రవి, వైస్ ప్రెసిడెంట్ లేటి సుధీర్, మాజీ సర్పంచ్ పొట్లూరి మాల్యాద్రి, మాజీ సర్పంచ్ దేవరపాటి శ్రీనివాసులు, వార్డు మెంబరు గద్దెకొండ రవిచంద్ర, బిసి నాయకులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు అత్యధిక సంఖ్యలో గ్రామస్తులు హాజరుకాగా, దాదాపు 500 పైచిలుకు వివిధ రకాలైన సర్టిఫికెట్లను ప్రజలకు అందజేశారు.

బాధ్యతగా ఓట్లు నమోదు చేయాలి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : బిఎల్‌ఒలు బాధ్యతతో ఓట్లు నమోదు చేయాలని ఆత్మకూరు ఆర్‌డిఒ సాదు కరుణకుమారి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తహశీల్దార్లు, బిఎల్‌ఒలతో రెండు బ్యాచ్‌లుగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నూతన ఓట్ల నమోదు ఓటర్ల మార్పులు చేర్పులు తదితర అంశాలను బిఎల్‌ఒలు బాధ్యతగా నమోదు చేయాలని ఆమె వారికి వివరించారు. 20వ తేదీ నుంచి బిఎల్‌ఒలు నెలరోజుల పాటు ఈ హౌస్ ఓల్డ్ సర్వే నిర్వహించాల్సి ఉంటుందని ఎలాంటి అవకతవకలు జరగకుండా నమోదు చేయాలని బిఎల్‌ఒలకు సూచించారు. నూతన ఓటు హక్కు నమోదు ప్రక్రియతో పాటు మృతుల ఓట్లు తొలగింపు స్థానికంగా లేకుండా ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన వారి ఓట్లు తరలింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలనిన్నారు. తహశీల్దార్లు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కార్యాలయం ఎఒ సుభద్ర, తహశీల్దార్లు పాల్గొన్నారు.

922 పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి దుత్తలూరు క్లస్టర్‌కు చెందిన రైతులు 948పొగాకు బేళ్లను రైతులు వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 922బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.245 కాగా కనిష్ఠ ధర రూ.150, సగటు ధర రూ.234.74 నమోదుగా ఉందన్నారు.